


www.manavaarthamirror.com

# మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం

02 సెప్టెంబర్ 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు.. తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో భారీ ఊరట

- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై స్టే ఎత్తివేసిన హైకోర్టు
- తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా డివిజన్ బెంచ్ తీర్పు
- సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రద్దు చేసిన ధర్మాసనం
- ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో జోక్యంపై కీలక వాదనలు
- పథకాల అమలుకు తొలగిన అడ్డంకులు



హైదరాబాద్: తెలంగాణలో అమలవుతున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ పథకాల అమలును నిలిపివేస్తూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన మధ్యంతర స్టే ఉత్తర్వులను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ మంగళవారం రద్దు చేసింది. దీంతో ఈ పథకాల కొనసాగింపునకు మార్గం సుగమమైంది. కల్యాణ లక్ష్మి,

(మిగతా 2వ పేజీలో)



# కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతోంది?

హైదరాబాద్, సెప్టెంబర్ 1: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనలి రాష్ట్ర కాంగ్రెస్‌లో రాజకీయ వేడిని పెంచింది. గత కొంతకాలంగా చర్చనీయాంశంగా ఉన్న మంత్రి లికొండా సురేఖ వ్యవహారంలి ఈ పర్యటనలో ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందన్న ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. మంగళవారం ఢిల్లీకి చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయి తెలంగాణకు సంబంధించిన వివిధ అభివృద్ధి, మౌలిక వసతుల ప్రాజెక్టులపై చర్చించనున్నారు. ఇదే సమయంలో మంత్రి కొండా సురేఖ కూడా హుటాహుటిన ఢిల్లీకి వెళ్లడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

### ఖర్గే, వేణుగోపాల్‌తో కీలక భేటీ

బుధవారం కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు లిమల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి లిలికేసీ వేణుగోపాల్‌లితో రేవంత్‌రెడ్డి సమావేశం కానున్నట్లు సమాచారం. ఈ భేటీలో కొండా సురేఖ వ్యవహారంతో పాటు తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి వైఖరిపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సమర్పించిన నివేదికపై చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారన్న ఆరోపణల నేపథ్యంలో సంబంధిత నేతలపై చర్యలు తీసుకునే అంశాన్ని అధిష్ఠానం పరిశీలించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది.

### సుస్మిత వ్యాఖ్యలతో మరింత వేడెక్కిన వివాదం

మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు పార్టీలో వివాదానికి కారణమయ్యాయని సమాచారం. ఆమె వ్యాఖ్యలపై కొండా సురేఖ దంపతులు బహిరంగంగా ఖండించకపోవడం కూడా పార్టీ అధిష్ఠానానికి అసంతృప్తి కలిగించిందన్న చర్చ సాగుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో లికొండా సురేఖను మంత్రివర్గం నుంచి తప్పించే అంశంలి కూడా ఢిల్లీ చర్చల్లో ప్రస్తావనకు రావచ్చని కాంగ్రెస్ వర్గాల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే తుది నిర్ణయం అధిష్ఠానం తీసుకోవాల్సి ఉంది. కొత్తవారికి అవకాశం కల్పించడం లేదా భవిష్యత్తులో మంత్రివర్గ విస్తరణ చేపట్టడం వంటి అంశాలకు కొంత సమయం పట్టినా, సురేఖ వ్యవహారంలో మాత్రం పార్టీ అధిష్ఠానం కఠినంగా వ్యవహరించే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### కేంద్ర మంత్రులతో అభివృద్ధి అంశాలపై చర్చలు

రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన పూర్తిగా రాజకీయ అంశాలకే పరిమితం కాకుండా రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక ప్రతిపాదనలపైనా దృష్టి పెట్టనున్నారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌లితో హైదరాబాద్ మెట్రో విస్తరణతో పాటు ?

(మిగతా 2వ పేజీలో)

## నల్గొండ ఘటనపై రగులుతున్న రాజకీయం

### టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు హౌస్ అరెస్ట్

- నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి ఇంటిపై నిన్న దాడి
- బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు బయల్దేరిన రాంచందర్ రావు
- కాంగ్రెస్ ప్రభుత్వం పతనానికి సమీపంలో ఉందన్న టీబీజేపీ చీఫ్



హైదరాబాద్: నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై నిన్న జరిగిన దాడితో తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు పరాకాష్ఠకు చేరాయి. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఈరోజు నల్గొండ బయల్దేరిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు తార్నాకలోని ఆయన నివాసం వద్ద అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు. పోలీసుల ఆంక్షలను ధిక్కరించి ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆయనను అదుపులోకి తీసుకుని పోలీస్ వాహనంలోకి

(మిగతా 2వ పేజీలో)



## హైదరాబాద్‌లో నిమజ్జనం వివాదం హైడ్రా వర్సెస్ గణేశ్ ఉత్సవ సమితి

- హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనంపై కొత్త వివాదం
- తాము అభివృద్ధి చేసిన చెరువుల్లో నిమజ్జనం కుదరదన్న హైడ్రా
- అడ్డుకునే అధికారం హైడ్రాకు లేదన్న గణేశ్ ఉత్సవ సమితి
- యథావిధిగా అన్ని చెరువుల్లోనూ నిమజ్జనం చేస్తామని స్పష్టీకరణ

## ప్రభుత్వ హామీతో ఢిల్లీ మార్చ్‌ను ఉపసంహరించుకున్న సీజేపీ

- సెప్టెంబర్ 5న తలపెట్టిన ఢిల్లీ మార్చ్‌ను రద్దు చేసుకున్న సీజేపీ
- సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల హామీ
- నిరసనకారులపై పెట్టిన ఎఫ్ఐఆర్‌లు ఎత్తివేయనున్నట్టు వెల్లడి
- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు 3 నెలల్లో పరిహారం
- ప్రభుత్వ హామీలకు కట్టుబడి ఉంటారని ఆశిస్తున్నట్టు సీజేపీ స్పష్టీకరణ



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

### ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి: మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, సెప్టెంబర్ 1:లి ప్రపంచస్థాయి విద్యా వ్యవస్థ అంటూ గొప్పలు చెప్పుకునే సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. నెలల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించకపోవడం సిగ్గుచేటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. గత రెండున్నరేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో తెలంగాణలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆయన అన్నారు. అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బందికి నెలల తరబడి జీతాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

### 310 కళాశాలలు తగ్గిపోయాయి

అద్దెలు, విద్యుత్ బిల్లులు, యూనివర్సిటీ ఫీజులు, ఇతర నిర్వహణ ఖర్చులు భరించలేక కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఒకప్పుడు రాష్ట్రంలో సుమారు లి960 ప్రైవేట్ డిగ్రీ కళాశాలలులి ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య దాదాపు లి650కు పడిపోయిందనిలి తెలిపారు. అంటే ఇప్పటికే సుమారు 310 కళాశాలలు తగ్గిపోయాయని, ఇదే పరిస్థితి కొనసాగితే మరిన్ని కళాశాలలు మూతపడే ప్రమాదం ఉందని ఐ

(మిగతా 2వ పేజీలో)



### ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంపై

## అభాండాలు వేయడం సరికాదు: బండి సంజయ్

- తన నియోజకవర్గానికి కేటాయించిన నిధుల్లో 94.1 శాతానికి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయన్న సంజయ్
- ఏకపక్ష నివేదికలు ఇవ్వడం సరికాదని వ్యాఖ్య
- క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని హితవు

ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంలో పార్లమెంట్ సభ్యులు తీవ్రంగా వెనుకబడ్డారంటూ 'ఎంపవర్డ్ ఇండియన్' సంస్థ విడుదల చేసిన నివేదిక సత్యదూరమని, వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఈ మేరకు తన

(మిగతా 2వ పేజీలో)

## బంగారం కొనొద్దు.. స్వదేశీ వస్తువులే వాడండి

- దేశ ప్రజలకు మోదీ పిలుపు
- భారత్ జీడీపీలో 7.8 శాతం వృద్ధి
- స్వదేశీ వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న మోదీ
- విదేశీ ప్రయాణాలు తగ్గించాలని సూచన
- విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ వద్దని పిలుపు
- అవసరం లేకపోతే బంగారం కొనొద్దని సూచన



దేశ ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధి సాధించిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు కీలక పిలుపునిచ్చారు. స్వదేశీ వస్తువులు, సేవలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అవసరం లేని విదేశీ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ నిర్వహించొద్దని చెప్పారు. అవసరం లేకపోతే బంగారం కొనుగోలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. కిర్గిజిస్థాన్ నుంచి మంగళవారం ఉదయం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా విడుదల చేసిన వీడియోలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో దేశ జీడీపీ 7.8 శాతం పెరిగిందని సోమవారం విడుదలైన గణాంకాలు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, సంక్షోభాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు ఉన్నా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. "విదేశీ దేశాలకు పర్యటనల కోసం వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ నిర్వహించొద్దు. 'వెడ్ ఇన్ ఇండియా' నినాదాన్ని పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారం కొనొద్దు" అని మోదీ సూచించారు. స్వదేశీ వస్తువులు, సేవలను ఎక్కువగా ఉపయోగిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని చెప్పారు. భారత్ స్వావలంబన సాధిస్తే స్వాతంత్ర్యం వచ్చిన 100 ఏళ్ల నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సంక్షోభాల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఈ ఏడాది మేలోనూ మోదీ ప్రజలకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట 'వర్క్ ఫ్రమ్ హోమ్', ప్రజా రవాణా వినియోగం పెంచాలని కోరారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని సూచించారు.

# వేముల మైత్రి జన్మదినం- 300 మంది అనాధ పాఠశాల పిల్లలకు అల్పాహారం

-కేక్ కట్ చేసి మైత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన- పాఠశాల విద్యార్థులు





వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధిహైదరాబాద్ నివాసి వేముల మైత్రి జన్మదినం సందర్భంగా కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో అనాధ పాఠశాలలో 300 మంది విద్యార్థులకు అల్పాహారం అందించారు. అనంతరం కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు, అనాధ పాఠశాల విద్యార్థులు కేక్ కట్ చేసి వేముల మైత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణ గోపాల్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ మైత్రి పుట్టినరోజు అనాధ పిల్లల ఆశీర్వాదం దక్కడం దేవుడి ఆశీస్సులు అందినట్టేనని అన్నారు ఇలాంటి పుట్టినరోజులు అనాధ పాఠశాల విద్యార్థుల మధ్య అనాధ వృద్ధుల మధ్య జరుపుకోవాలని తెలిపారు

# చౌటుప్పల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

బిజెపి నేతల ఆగ్రహం... కాంగ్రెస్ తీరుపై నిరసన జ్వాలలు





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 01

నల్గొండలోని బిజెపి జిల్లా కార్యాలయంపై, పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ నాయకులు జరిపిన దాడులను నిరసిస్తూ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ చౌరస్తాలో బిజెపి శ్రేణులు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.?ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి,మాట్లాడుతూ బిజెపి ఆఫీసుపై రాళ్లు రువ్వి ఫర్నిచర్ ధ్వంసం చేయడమే కాకుండా, జిల్లా అధ్యక్షుడి ఇంట్లోకి చొరబడి ఆయన తల్లి, మామయ్యపై భౌతిక దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు.ఇంట్లోని టీవీ, ఫ్రిజ్, ఇతర సామగ్రిని ధ్వంసం చేశారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్షాలపై కాంగ్రెస్ శ్రేణులు రౌడీయిజానికి పాల్పడుతున్నాయని, ఇలాగే ప్రవర్తిస్తే ప్రజలే తిరగబడి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు బుద్ధ సురేష్, పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్, మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్, సీనియర్ నాయకులు రమణగోని శంకరయ్య, ముత్యాల భూపాల్ రెడ్డి, ఉబ్బు బిక్షపతి, బాతరాజు సత్యం, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు యాదయ్య గౌడ్, కాసుల వెంకటేశం, ఆలే చిరంజీవి, దిండు భాస్కర్, పబ్బు వంశీ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# బీసీ విద్యార్థి సంఘం నారాయణపూర్ మండల నూతన కమిటీ నియామకం

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 01( వార్త మిర్రర్ ) బీసీ విద్యార్థి సంఘం సంస్థాన్ నారాయణపూర్ మండల నూతన కమిటీని బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు కొల్లూరు నవీన్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షుడిగా దిలీప్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కొత్త రాజును నియమించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ హాజరై నూతనంగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వీరమళ్ళ కార్తీక్ గౌడ్ మాట్లాడుతూ, బీసీ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, విద్యా రంగంలో ఎదురవుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు బీసీ విద్యార్థి సంఘం నిరంతరం పోరాడాలని అన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగేలా, వారి హక్కుల సాధన కోసం నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు.అదేవిధంగా బీసీ యువజన సంఘం నారాయణపూర్ మండల అధ్యక్షులు రామకృష్ణ కార్యక్రమంలో పాల్గొని నూతనంగా ఎన్నికైన దిలీప్ యాదవ్, కొత్త రాజులకు అభినందనలు తెలిపారు.బీసీ విద్యార్థులు, యువత ఐక్యంగా ముందుకు సాగుతూ విద్యా, ఉద్యోగ మరియు సామాజిక రంగాల్లో తమ హక్కులను సాధించుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన నాయకులకు పలువురు బీసీ సంఘం నాయకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.



# సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 01

చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ సీఐ జి. మన్మథ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, వాట్సాప్ మెసేజ్‌లు మరియు అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు.బ్యాంక్ ఖాతా వివరాలు, ఎటిఎం /డెబిట్ కార్డు వివరాలు, ఓటీపీ , పిన్ , సివివి ,యూపీఐ పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు.అలాగే కేవైసీ అప్‌డేట్, లోన్, ఉద్యోగం, లాటరీ, రివార్డ్, డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్‌మెంట్ తదితర పేర్లతో జరిగే ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించార ఎవరైనా సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, అలాగే సంబంధిత ఆధారాలను భద్రపరచుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## పెన్షన్ విద్రోహ దినం పాటించి నిరసన తెలిపిన ఉపాధ్యాయులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 1

సెప్టెంబర్ ఒకటవ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఉద్యోగులందరికీ, ఉపాధ్యాయులకు వృద్ధాప్యంలో చేయూతనందించే పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని నినాదాలు చేశారు. దాదాపుగా 30 నుండి 35 సంవత్సరాలు ప్రభుత్వ సర్వీస్ లో ఉండి ప్రభుత్వ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలుపరిచే ఉద్యోగులకు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు వృద్ధాప్యంలో పెన్షన్ భద్రత లేని నూతన పెన్షన్ విధానంలోకి నెట్టివేయడం ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను శ్రమదోపిడి చేయడమేనని వారు పేర్కొన్నారు. కేవలం ఐదు సంవత్సరాలు సేవలందించే ప్రజా ప్రతినిధులకు పెన్షన్ ఉన్నప్పుడు 35 నుండి 40 సంవత్సరాలు సేవలందించే ప్రభుత్వ ఉద్యోగులకు సరియైన పెన్షన్ లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని వారు పేర్కొన్నారు. ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన 6 డి ఏ లను, పిఆర్సి నివేదికను, హెల్త్ కార్డులను ఇంకా అనేక ఉద్యోగ సంక్షేమ కార్యక్రమాలను పెండింగ్ లో పెట్టి ఉద్యోగ ఉపాధ్యాయుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని, అలాగే పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకుని పిఆర్సి అమలు చేయాలని, పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, హెల్త్ కార్డులను పటిష్టంగా ప్రణాళిక బద్ధంగా అమలుపరచాలని, వివిధ శాఖల వారీగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇట్టి నిరసన కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ముక్కెర శేఖర్, టిఆర్టిఎఫ్ మండల అధ్యక్షులు బొల్లె గంగాధర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీనివాస్, రాజు, రాజకిరణ్, సుజాత, అంజు బేగం, మొదలగువారు పాల్గొన్నారు.

## దేవరకొండలో వెలుగుచూసిన పురాతన విగ్రహాలను కాపాడాలి

## నల్లగొండ జిల్లా కలెక్టర్‌కు 16వ వార్డు కౌన్సిలర్ రూప్ల నాయక్ విజ్ఞప్తి



దేవరకొండ సెప్టెంబర్ 01 వార్త మిర్రర్::::::

దేవరకొండ ఖిల్లా దుర్గంలో లభ్యమైన పురాతన దేవతామూర్తుల విగ్రహాలు చరిత్రకు సజీవ సాక్ష్యాలని, వాటిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలకు విలువైన చారిత్రక సంపదను కోల్పోయే ప్రమాదం ఉందని దేవరకొండ 16వ వార్డు కౌన్సిలర్ రూప్ల నాయక్ నల్లగొండ జిల్లా కలెక్టర్ ను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురాతన శిల్పాలను కేవలం రాతి విగ్రహాలుగా చూడకుండా, వాటి వెనుక ఉన్న చారిత్రక నేపథ్యాన్ని వెలికితీయాలని వారు కోరారు. ఈ విషయాన్ని నల్లగొండ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, పురావస్తు శాఖ నిపుణులతో తక్షణమే శాస్త్రీయ పరిశీలన చేయించి, విగ్రహాల ప్రాముఖ్యతను నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.విగ్రహాల రక్షణకు తక్షణ చర్యలు అవసరం అని సమగ్ర విచారణ జరిపి అధికారికంగా రికార్డుల్లో నమోదు చేయాలని కోరారు.అలాగే విగ్రహాలు దెబ్బతినకుండా సురక్షిత ప్రాంతంలో భద్రపరచి, అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ నుకోరారు."చరిత్రను నిర్లక్ష్యం చేస్తే ఆనవాళ్లు మిగలవు. దేవరకొండకు చెందిన ఈ పురాతన సంపదను కాపాడటం మనందరి బాధ్యత. జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి విగ్రహాలకు శాశ్వత రక్షణ కల్పించాలని కోరారు.స్పందించిన కలెక్టర్ కలెక్టర్ మాట్లాడుతూ దానిపై వెంటనే దేవరకొండ మున్సిపల్ కమిషనర్ కు ఆదేశిస్తానని తెలిపారు.



## కాంగ్రెస్ అరాచక పాలనపై భగ్గుమన్న సంస్థాన్ బీజేపీ శ్రేణులు

సంస్థాన్ నారాయణపురం సెప్టెంబర్ 01( వార్త మిర్రర్ )

బీజేపీ రాష్ట్ర,జిల్లా కార్యాలయాలపై దాడులను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన

నిన్న హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ, నల్లగొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు.ఈ ఘటనకు ప్రతిస్పందనగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు నల్లగొండ జిల్లా బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడటమే కాకుండా, వ్యక్తిగత రాజకీయ కక్షలతో బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి ఇంటిపై దాడి చేసి, ఆయన మాతృమూర్తిని గాయపరచడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బీజేపీ శ్రేణులు మండిపడ్డాయి.ఈ దాడులను నిరసిస్తూ బీజేపీ నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ గాంధీయ సిద్ధాంతాలకు ప్రతీక అని చెప్పుకుంటూ, మరోవైపు వీధి రౌడీల మాదిరిగా బీజేపీ నాయకులు, కార్యకర్తల ఇళ్లపై దాడులకు పాల్పడటం తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో రాజకీయ ప్రత్యర్థులను రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప దాడులు, దౌర్జన్యాలకు పాల్పడటం సిగ్గుచేటు.బీజేపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు ఇకపై పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ శ్రేణులు ప్రజాస్వామ్య, చట్టబద్ధ మార్గాల్లో మరింత ఉధృతంగా పోరాటం చేస్తాయని హెచ్చరించారు.అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే నల్లగొండ జిల్లాను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని విమర్శించారు.మీకు చేతనైతే అభివృద్ధిపై దృష్టి సారించండి. కాంగ్రెస్ పార్టీకి చెందిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో రౌడీయిజం చేయించడం, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయించడం మానుకోవాలి. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన సమాధానం చెబుతారుఅని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర నరసింహ గౌడ్ వంగరి రఘు జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు వెంకటేశం జిల్లా నాయకులు భూసా శీను, గడ్డం స్వామి,ఆత్కూరి రాములు మండల ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్,కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,మండల కార్యదర్శులు జక్కర్తి నర్సింహా,నర్రి నరసింహ,కోడూరు బీరయ్య, నాయకులు నెల్లికంటి శ్రీశైలం యాదవ్, కట్కూరి శ్రీకాంత్ గౌడ్,కోగురి శ్రవణ్, సుర్వి కుమార్ గౌడ్,అంతటి సురేష్ గౌడ్,మెరుగు స్వామి,సుర్వి సురేష్ గౌడ్,గూడెల్లి బాలరాజ్, గజం భద్రయ్య,శిరగోని వెంకటేశం, బుర్కల లింగస్వామి,సాయి కుమార్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు, వివిధ మోర్చాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ప్రజలే ప్రథమం.. అభివృద్ధే లక్ష్యం

**- పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి**

కల్వకుర్తి, సెప్టెంబర్ 1, వార్త మిర్రర్ ప్రతినిధి:–

కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలో వరుసగా పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఎల్లికల్ బ్రిడ్జి ప్రారంభం

వాహనదారుల ఇబ్బందులు గ్రహించిన ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని మంజూరు చేయించి ఎల్లికల్ బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని బ్రిడ్జిని ప్రారంభించారు. బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలగనుందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.

స్ట్రీట్ వెండర్లకు ప్రొసీడింగ్స్ పంపిణీ

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బస్‌స్టాండ్ పరిసరాల్లోని స్ట్రీట్ వెండర్స్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను సక్రమంగా కొనసాగిస్తూ ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

సంక్షేమ పథకాలతో అండగా ప్రభుత్వం

లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, సీఎం సహాయనిధి చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఎమ్మెల్యే నేరుగా



మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.

వెలుగులతో మెరిసిన కల్వకుర్తి

కల్వకుర్తి లో హైమాస్ట్ లైట్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో వెలుగులు పెరగడంతో రాత్రివేళల్లో ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలగడంతో పాటు భద్రత కూడా మెరుగుపడుతుందని తెలిపారు. కల్వకుర్తి పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమాల్లో కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుమ్మరి సంఘ భవనం అభివృద్ధికి ఎమ్మెల్యే కు వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 1

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కుమ్మరి సంఘ భవనం అభివృద్ధికి సంబంధించిన వినతి పత్రం అల్లిపూర్ గ్రామ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, కుమ్మరి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సంఘ అభివృద్ధికి నిధులు మంజూరు చేయగలరని పెద్దలు ఎమ్మెల్యే కి విన్నవించడం జరిగింది . దానికి ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే ఒక లక్ష 50 వేల రూపాయలు బోరు, దానికి సంబంధించిన మోటర్ కు నిధులు మంజూరుకు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎంఏ ముఖిద్, గ్రామ మాజీ ఉప సర్పంచ్ సాగర్ రావు, స్పందన, స్థానిక వార్డ్ మెంబర్ అట్కాపురం భవాని-గంగ శేఖర్, స్థానిక నాయకులు వేముల సతీష్, శ్రీరాముల గణపతి, దొబ్బల వేణు, దాసారపు వేణు రావు, సంఘ అధ్యక్షులు అట్కాపురం గంగారం, ఉపాధ్యక్షులు గంగ శేఖర్, సభ్యులు అట్కాపురం నరసన్న బక్కన్న, రెడ్డి, గంగారం, నడిపన్న, లింగన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ లో డివైఎఫ్ఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలి..

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 01చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సెప్టెంబర్ 7,8, తేదీలలో సంబంధించిన 3వ డివైఎఫ్ఐ మహాసభల కరపత్రలను ఆవిష్కరించడం జరిగింది. మహాసభలలోయువత పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న వైఖరి పై చర్చించి భవిష్యత్తు కార్యక్రమం తీసుకుంటామని అన్నారు. ఇప్పటికే డ్రగ్స్ గంజాయిని నిర్మూలించాలని జిల్లా వ్యాప్త సైకిల్ యాత్ర నిర్వహించడం జరిగిందని అన్నారు. చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల 100 పడకల హాస్పిటల్ నిర్మాణం కోసం దఫలవారీగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించామని అన్నారు. స్థానిక పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఈ మహాసభలలో చర్చించి కీలక నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ మహాసభలకు జిల్లావ్యాప్తంగా 300 మంది యువ ప్రతినిధులు హాజరవుతావున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరు కిష్టయ్య,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి పల్లె శివకుమార్,డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బోదాస్ నరేష్ ప్రజా సంఘాల



నాయకులు పొట్ట శ్రీను,ఆదిమూలం నందీశ్వర్, గండని లక్ష్మీపతి, ఎల్కరాజు యాదగిరి, తొర్పునూరి మల్లేశం, వనం విజయ్ కుమార్, సప్పిడి రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కే.సీ. గుప్తా 107వ జయంతి వేడుకలు

దేవరకొండ సెప్టెంబర్ 01 వార్త మిర్రర్:::::

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండర్ కే.సీ. గుప్తా 107వ జన్మదిన వేడుకలను వాసవి క్లబ్ వనిత గ్రేటర్, వాసవి క్లబ్ దేవరకొండ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కే.సీ. గుప్తా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ గ్రేటర్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి, కార్యదర్శి బెజవాడ మల్లేశ్వరి, కోశాధికారి ఆలంపల్లి శిరీష, డిస్ట్రిక్ట్ జాయింట్ ట్రెజరర్ ఆలంపల్లి పద్మ, జోన్ చైర్మన్ కొత్త సుబ్బారావు, సావిత్రి, వాసవి క్లబ్ కార్యదర్శి బెలిదే రవీందర్తో పాటు వాసవి క్లబ్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## మలి దశ తెలంగాణం ఉద్యమకారుడికి న్యాయ పుస్తకాల అందజేత

**పుస్తకాలు అందజేసిన వడ్త్య రమేష్**

దేవరకొండ సెప్టెంబర్ 01 వార్త మిర్రర్::మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు మూడావత్ మల్లేష్ నాయక్ ఎల్ఎల్‌బీ పట్టా పొందడంతో పాటు న్యాయవాదిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించేందుకు అవసరమైన సహకారాన్ని బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్య రమేష్ అందించారు. 2000 సంవత్సరం నుంచే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొంటున్న మూడావత్ మల్లేష్ నాయక్ ఇటీవల ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. ఈ నేపథ్యంలో బార్ అసోసియేషన్‌లో తన పేరు నమోదు చేయించుకోవడంతో పాటు న్యాయ వృత్తికి అవసరమైన న్యాయశాస్త్ర పుస్తకాలు అందించాలని ఆయన వడ్త్య రమేష్‌ను కోరారు. దీనికి స్పందించిన వడ్త్య రమేష్ బార్ అసోసియేషన్‌లో మల్లేష్ నాయక్ పేరు నమోదు చేయించడంతో పాటు న్యాయశాస్త్రానికి సంబంధించిన అవసరమైన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయ విద్యను పూర్తిచేసిన మల్లేష్ నాయక్ భవిష్యత్తులో పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయ సహాయం అందిస్తూ సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నరసింహా నాయక్, కాట్రావత్ తండా సర్పంచ్ హరిలాల్, లక్ష్మణ్ నాయక్, పాండు, మల్లేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల విధ్వంస పాలనపై పోరుబాటను విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మహాధర్నా**

**16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్లా నాయక్**

దేవరకొండ సెప్టెంబర్ 01 వార్త మిర్రర్::::::కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాలు, ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ బుధవారం దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ ర్యాలీ, మహాధర్నాను విజయవంతం చేయాలని 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్లా నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై, బస్టాండ్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. ఈ పోరుబాట కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కేతావత్ రూప్లా నాయక్ కోరారు.




# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**- ఎస్సై కురుమూర్తి**



కల్వకుర్తి వార్త మిర్రర్ ప్రతినిధి:– నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో గత మూడేళ్లుగా గంజాయి విక్రయిస్తున్న రంగాపూర్ గ్రామానికి చెందిన ఆలే సత్యనారాయణ (సత్తిని) పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. నిందితుడు ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా ప్రాంతం నుంచి కిలోల లెక్కన గంజాయిని కొనుగోలు చేసి, చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి జిల్లా పరిధిలో యువతకు ఒక్కో ప్యాకెట్‌ను రూ. 300 నుంచి రూ. 400 వరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. గంజాయి కొనుగోలు, విక్రయాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గంజాయి విక్రయాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## గడ్డిన్నారం ఫ్రూట్ మార్కెట్ ని సందర్శించిన అనురాగ్ యూనివర్సిటీ బీఎస్సీ విద్యార్థులు

**మార్కెట్ లో జరిగే క్రయ విక్రయాలు, ఎగుమతులు దిగుమతుల గురించి విద్యార్థులకు వివరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి**

ఎల్బీనగర్,1 సెప్టెంబర్ :

ఘట్ కేసర్ అనురాగ్ యూనివర్సిటీ బిఎస్సి అగ్రికల్చర్ విద్యార్థులు స్టడీ టూర్ లో భాగంగా మంగళవారం ఉదయం బాటసింగారం పండ్ల మార్కెట్ యార్డు ని సందర్శించి అక్కడ జరుగుతున్న క్రయవిక్రయాలు, ఎగుమతి దిగుమతుల గురించి తెలుసుకున్నారు. మార్కెట్ లో జరుగుతున్న పండ్ల విక్రయాలు అమ్మే విధానాన్ని పరిశీలించారు. అనంతరం వారిని కార్యాలయంకి సాదరంగా ఆహ్వానించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రైతులకు, వ్యవసాయ రంగానికి చేస్తున్న సంక్షేమ పథకాలను పండ్ల మార్కెట్ కి సంబంధించిన వివరాలను గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వివరించారు.

## అనధికార నిర్మాణాల పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్....



సైబరాబాద్ వార్త మిర్రర్ :సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలపై సెప్టెంబర్ 1, 2026న క్షేత్రస్థాయి గుర్తింపు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగించింది. మంగళవారం సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు క్షేత్రస్థాయి తనిఖీల ద్వారా 36 అనధికార నిర్మాణాలను గుర్తించాయి.లి అందులో 26 నిర్మాణాలను కూల్చివేయగా, 10 నిర్మాణాలకు నోటీసులు జారీలి చేశారు మరియు

ఒక నిర్మాణాన్ని సీజ్‌లి చేశారు.

గుర్తించిన మిగిలిన 10 నిర్మాణాలపై తదుపరి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు నిర్దేశిత విధానం మరియు వర్తించే నిబంధనల ప్రకారం చేపట్టబడతాయి.

జోన్‌ల వారీగా కూల్చివేతలు:

శేరిలింగంపల్లి జోన్ లో 8

కూకట్‌పల్లి జోన్ లో 7 కుత్బుల్లాపూర్ జోన్ లో 11అనధికార నిర్మాణాలపై క్షేత్రస్థాయి తనిఖీలు, గుర్తింపు మరియు నిరంతర పర్యవేక్షణను కొనసాగించాలని సంబంధిత టౌన్ ప్లానింగ్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను కమిషనర్ ఆదేశించారు.




## బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండించిన బీజేపీ నేతలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడిని బీజేపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలకు మద్దతుగా నల్గొండకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావులి మరియు కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్‌లి లను పోలీసులు అడ్డుకుని గాంధీనగర్ పోలీస్ స్టేషన్ కు తరలించి అరెస్ట్ చేసినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును అణచివేయడం సరికాదన్నారు. నాయకులను అడ్డుకోవడం, అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. అరెస్టులు, అణచివేతలతో బీజేపీ నేతల పోరాటాన్ని ఆపలేరని, ప్రజల సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# ఉరి వేసుకోని వ్యక్తి ఆత్మ హత్య

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 1

తేదీ 01-09-2026

నాడుఉదయం దాదాపు ఉదయం 10:30 గంటల సమయంలో ఫిర్యాదు రాలు అయిన కొందాడి కవిత భర్త శ్రీనివాసరావు వయసు 45 కులం వెలుమా నివాసం రాయికల్ అను ఆమె పోలీస్ స్టేషన్ రాయికల్ కు వచ్చి ఫిర్యాదు ఇచ్చినది కదా తన భర్త అయిన కొందాడు శ్రీనివాసరావు వ/ జలపతిరావు వయసు 51 సంవత్సరాలు అనువతను గత కొద్ది రోజుల క్రితం మేడిపల్లి వద్ద యాక్సిడెంట్ కు గురై అనారోగ్యంతో బాధపడుతూ మానస్తిక స్థితి బాగా లేక జీవితంపై విరక్తి చెంది రాయికల్ శివారులోని సిరికొండ రాజిరెడ్డి యొక్క మామిడి తోటలో గల మామిడి చెట్టుకు తాడు తో ఉరి వేసుకొని చనిపోయినాడు అని ఫిర్యాదు ఇవ్వగా అట్టి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది అని రాయికల్ ఎస్ఐ సుదీర్ కుమార్ తెలిపారు. మృతునికి ఒక కొడుకు, ఒక కూతురు సంతానం కలరు.

# జై..జపాండి

ఆసియా తూర్పు భాగంలోని జపాన్‌కు, ఐరోపాలోని



స్కాండినేవియా ప్రాంతానికి పెద్దగా పోలికలు లేవు. ఒక్క గృహాలంకరణ విషయంలో మాత్రం.. ఉమ్మడి అభిరుచులు ఉన్నాయి. జపాన్‌లోని జపా, స్కాండినేవియాలోని ఆండీలను కలపగా ఏర్పడిన గృహాలంకరణ శాస్త్రమే జపాండి. మినిమలిజం జపాండి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధమైన మెటీరియల్‌నే ఉపయోగిస్తారు. ప్లాస్టిక్, ఫైబర్ నిషిద్ధం. తేలికైన రంగులనే ఎంచుకుంటారు. ముదురు వర్ణాలు దూరం దూరం. సహజమైన వెలుగులకు విలువ ఇస్తారు. కృత్రిమ విద్యుత్ దీపాలు దాదాపుగా ఉండవు. చెక్క లేదా రాతితో చేసిన అలంకరణ వస్తువులు వాడతారు. ప్రతి మూలా పూలకుండీ ఉండాల్సిందే. గదిని ఫర్నిచర్‌తో నింపేయకుండా.. ఒకటి రెండు వస్తువులకే పరిమితం చేస్తారు. గదిలోకి సహజమైన వెలుతురు ధారాళంగా వచ్చేలా చూస్తారు. ఈ శైలిలో దాదాపుగా కర్టెన్లు ఉండవు. సూర్యకాంతిని అడ్డుకోవడం పాపమని నమ్ముతారు. తెలుపు, తేలికైన ఇసుక రంగు, లేత గచ్చకాయ రంగులకు జపాండి అలంకరణలో పెద్దపీట వేస్తారు. లేత బూడిద, లేత గులాబీ, లేత నీలం, లేత ఆకుపచ్చ రంగులనూ జొప్పిస్తారు. ఫర్నిచర్ విషయానికి వస్తే రోజువారీ వాడుకలో పనికొచ్చే వాటికే స్థానం. అవసరానికి ఉపయోగపడని వస్తువు ఎంత అందంగా ఉన్నా.. వృథాయే అంటుంది జపాండి.



# అచ్చం అమ్మ చేయిలా..

అమ్మ అరచేయి పొట్ట మీద జోకొడుతుంటేనే బుజ్జి పాప నిద్రపోయేది. ఆ చేయి పక్కకు జరిగిందో నిద్రలేచే పిల్లలు ఎందరో. కానీ ఎంత సేపని చేయి తీయకుండా కూర్చోగలం. అలాంటి సందర్భాల్లో చక్కగా ఉపయోగపడేలా 'బేబీ స్లీప్ సూతింగ్ పామ్ పిల్లోస్' దొరుకుతున్నాయి. ఇవి అచ్చంగా నూలుతో చేసినవి. మనుషుల చేతిని పోలి ఉంటాయి. అంతేకాదు, మీద చేయి వేసినట్టే అనిపించేందుకు కాస్త బరువు జోడించి రూపొందిస్తున్నారు. అందువల్ల ఈ 'చేయి దిండు'ను పాపాయి మీద ఉంచితే తన మీద ఎవరో చేయి వేసుకుని పడుకున్న అనుభూతిని పొందుతారు. హాయిగా నిద్రపోతారు. జాకీ అనే మరో సంస్థ కూడా జాకీ హగ్ పేరిట ఈ తరహాలో పిల్లలను చుట్టేసేలా.. చేతులను పోలిన దిండ్లను తయారు చేస్తున్నది. ఇవి కూడా బిడ్డలను నిద్రపుచ్చడానికి పనికొస్తాయి. వీటితో ఇటు అమ్మ ఎంచక్కా పనిచేసుకోవచ్చు, పాపాయి హాయిగా బజ్జోవచ్చు. ఐడియా అదిరింది కదూ!



# వెండికి వెలకట్టలేం

చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా.

### వెండికి వెలకట్టలేం

చాలామందికి వెండి అంటే చిన్నచూపు. నిజానికి ఆభరణంగా అయినా, పెట్టుబడిగా అయినా, వస్తువుగా అయినా.. వెండి వన్నెల ముందు వజ్రమైనా చిన్నబోవాల్సిందే. ఇదో మంచి పెట్టుబడి సాధనం కూడా. ఇటీవల, ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిపుణులు రజతాన్ని ఆకాశానికి ఎత్తేశారు. గాలిలోని ఆక్సిజన్, సల్ఫర్ కణాల ప్రభావంతో వెండి రంగు మారుతుంది. కాబట్టి, గాలి చొరబడని సంచిలో వెండి వస్తువులను భద్రపరచాలి. ఒక్కో వస్తువును ఒక్కో కాగితంలో చుడితే.. వెండి పాత్రల మీద గీతలు పడకుండా కాపాడుకోవచ్చు. వెండిని భద్రపరిచే పాత్రలో ఓ బొగ్గు ముక్క లేదా సిలికా జెల్ ప్యాక్ కనుక వేస్తే.. అవి గాలిలోని తేమను శోషించుకుంటాయి. వెండి కళాత్మక వస్తువులకు వెల్వెట్ లేదా మైక్రోఫైబర్ ప్యాకింగ్ ఉత్తమం. రజతం అత్యుత్తమ పెట్టుబడి మార్గం కూడా. ద్రవ్యోల్బణాన్ని నిలువరించే శక్తి దీనికి ఉంది. ఆభరణాల మార్కెట్‌లో బంగారానికి ఉన్నంత ఆదరణ వెండికీ ఉంది. నిజానికి ట్రెండీ నగల తయారీ వెండితోనే సాధ్యం.

# గోడలపై.. ఘోరారణ్యం!

బాల్కనీలో తోటలనూ, కుండీల్లో మొక్కలనూ పెంచడం కాదు.. గోడల మీద ఏకంగా అడవుల్ని సృష్టించండి. అతిథులను ఆశ్చర్యానికి గురిచేయండి. ఇదీ ఓ కళే. ఓ చిన్న ఫ్రేమ్‌తో సరిపెడతారా, మొత్తం గోడకు విస్తరిస్తారా అన్నది మీ ఇష్టం. 'మోస్ వాల్ ఆర్ట్' ఇప్పుడు ఇంటీరియర్ డిజైనింగ్‌లో సరికొత్త ట్రెండ్. కార్పొరేట్ ఆఫీసుల ముస్తాబులోనూ భాగం అవుతున్నది. మొక్కలు, ఎండు కొమ్మలు, చిన్నచిన్న రాళ్లు, ఎండిన వేళ్లు, 0పూలు.. ఇవే ముడిసరుకు. అంత ఓపిక లేనివారికి ఆన్‌లైన్‌లో రెడీమేడ్‌గానూ దొరుకుతున్నాయి. వీటివల్ల ఇంటికి కొత్త అందం వస్తుంది. ఆహ్లాదంగానూ అనిపిస్తుంది.



